నమస్తే తెలంగాణ CLASSIFIED

**WANTED**

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం: 16K to 18K ఏజెంట్ కమీషన్ 6k. Ph: 9640468899, 9640258899.
NT-310350-All

★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317970-All

**CHANGE OF NAME**
MANKALI THIRUPATHI S/o. Late LINGAIAH, Conveyor Operator, Goleti CHP, BPA Employee Code No. 02101632, shall henceforth be known as **MAHANKALI THIRUPATHI, S/o. Late LINGAIAH**
Rebbena, 04-09-2023

**PLOT FOR SALE**



★ హైదరాబాద్, హయత్‌నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ, జనచైతన్య, బాటసింగారం శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును/ అమ్మబడును, నో Brokers. Ph: 9666912111, 7995005999.
NT-318030

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677



మామడ : బతుకమ్మ పేర్చుతున్న యువతులు (ఫైల్)

# పూల పండుగకు వేళాయే..

- నేటి నుంచి ఊరూరా బతుకమ్మ వేడుకలు
- ఎంగిలిపూలతో మొదలు
- తొమ్మిదిరోజుల పాటు వాకిళ్లు పూదోటలు
- సంబురాల్లో ఆడబిడ్డలు
- వాడవాడనా సందడి

హాజీపూర్/మంచిర్యాల ఏసీసీ/ చెన్నూర్ టౌన్/ మామడ, అక్టోబర్ 13 : ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. పల్లెపడుచులతో పాటు పట్టణ మహిళలకూ ఇదే ఇష్టమైన వేడుక. మహాలయ అమావాస్య నుంచి మహర్నవమి దాకా(ఎంగిలి పూల బతుకమ్మ మొదలు సద్దుల (పెద్ద) బతుకమ్మదాకా) ప్రతి రోజూ మహిళలు ఆటపాటలతో బతుకమ్మను కొలుస్తారు. నిత్యం సద్దులు పంచుకొని తింటూ వేడుకలా జరుపుకుంటారు. ఈ బతుకమ్మ పండుగ శనివారం (14వ తేదీన) మహాలయ అమావాస్య (పెత్రామాస) సందర్భంగా ఎంగిలిపూలతో ప్రారంభం కానుంది. ఆశ్వయుజ పాడ్యమి నుంచి అశ్వయుజ అష్టమి వరకు తొమ్మిది రోజుల పాటు ఈ ఉత్సవం జరుగనుంది. అక్టోబర్ 22న బతుకమ్మ వేడుకలు ముగుస్తాయి.

## ఎంగిలిపూల నుంచే సందడి..

నిజానికి ఎంగిలిపూల నుంచే మహిళల సందడి మొదలవుతుంది. మగవారు పూలసేకరణలో నిమగ్నం కాగా, ఆడవాళ్లు వాటిని అందంగా పేర్చి, ఆడుతారు. బతుకమ్మ పండుగ నిజానికి ప్రకృతి పూజ. ప్రకృతి సిద్ధంగా లభించే రకరకాల పూలను, వాటితో గౌరమ్మను పూజించడం ఈ పండుగలోని విశిష్టత.

## మెట్టినింటి నుంచి పుట్టింటికి..

పెళ్లయి మెట్టినింటికి వెళ్లిన మహిళలంతా ప్రతి బతుకమ్మ పండక్కి పుట్టింటికి చేరుకుంటారు. మమతానురాగాల బతుకమ్మలను పేర్చి, సంతానం, పాడీపంటా చల్లంగుండాలని ఆడిపాడుతారు. ఏడాదికి సరిపడా ఆనందాన్ని మూటగట్టుకొని వెళ్లిపోతారు. తమకు మంచి భర్త దొరకాలని కన్నెపిల్లలు కోరుకుంటారు.

## ఎటుచూసినా పూల పరిమళం..

తెలంగాణ సంస్కృతీసంప్రదాయాలకు నిలువెత్తు ప్రతీకలా నిలుస్తోన్న బతుకమ్మ పండుగ వచ్చిందంటే.. పల్లెదారులన్నీ పూల పరిమళాలు వెదజల్లుతాయి. రెండువైపులా పసుపు ఆరబోసినట్లు తంగేడు.. చేనుచెలకల్లోంచి నిక్కినిక్కి చూసే గునుగు, పట్టుకుచ్చు.. ముళ్ల కంచెల మీద నుంచి పలకరించే కట్ల పూలు.. ఇంటి గోడ మీద విరిసి మురిపించే మందారాలు, తలుపు సందుల్లోంచి తొంగి చూసే గన్నేరు.. నేలంతా పరుచుకుని, బంగారాన్ని విచ్చుకునే గుమ్మడి ఇంకా రుద్రాక్ష, గోరింట.. ఇలా తీరొక్క పువ్వు బతుకమ్మ పండుగను ఆహ్వానిస్తూ కనిపిస్తాయి.

## బతుకమ్మ చరిత్ర..

బతుకమ్మ పండుగ పుట్టుక గురించి తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో కథలు వ్యాప్తిలో ఉన్నాయి. 19వ శతాబ్ద పూర్వార్ధంలో ఒకసారి తెలంగాణ ప్రాంతంలో కలరా, మశూచిలాంటి భయంకర అంటు వ్యాధులు ప్రబలాయి. వేల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. ఏ గడపలో అడుగు పెట్టినా నిర్జీవ దేహాలే కనిపించాయి. కన్నీటి శోకాలే వినిపించాయి. ఈ తరుణంలో ప్రజలు, తమవాళ్లను బతికించుకునేందుకు, పూలతో బతుకమ్మ పేర్చి, ఆదిపరాశక్తి(గౌరి)ని పూజించారనీ, అదే బతుకమ్మగా ప్రసిద్ధి చెందిందని చెబుతారు. అత్యంత ప్రాచుర్యం పొందిన మరో కథ ప్రకారం, దక్షిణభారత దేశాన్ని పాలించిన చోళ రాజు ధర్మాంగదుడు సంతానం కోసం లక్ష్మీదేవిని పూజించగా, అతని భార్య ఓ బిడ్డకు జన్మనిచ్చింది. మొదట ఆ బిడ్డకు రాజు లక్ష్మి అని పేరుపెట్టుకున్నాడు. ఆ తర్వాత ఆ చిన్నారిని అనేక ఆపదలు, కష్టాలు చుట్టుముట్టాయి. దీంతో ఆమె పేరును 'బతుకమ్మ' అని మార్చాడు. అప్పుడు రాకుమారి, అన్ని గండాలు దాటి బతికి బట్టకట్టింది. అలా అప్పటి నుంచి జనులందరి క్షేమంకోసం పువ్వులు తెచ్చి, ఆమె పేరు (బతుకమ్మ)తో వాటిని పేర్చి, పూజించడం ఆనవాయితీగా వస్తున్నట్లు తెలుస్తోంది.



మామాడ : బతుకమ్మ ఆడుతున్న మహిళలు (ఫైల్)

### ❖ ఆడబిడ్డల పండుగ..



*బతుకమ్మ ఆడబిడ్డల పండుగ. ప్రతి ఇంటా సంతోషాలు వెల్లివిరిసే పండుగ. ఆడబిడ్డలు పుట్టింటికి చేరి ఆడే పండుగ. తరతరాల తెలంగాణ సంస్కృతికి ఇది అద్దం పడుతుంది. కులామతాలకతీతంగా సద్దుల బతుకమ్మ రోజు బతుకమ్మను చెరువులో నిమజ్జనం చేస్తాం. ఈ పండుగ వచ్చిందంటే పుట్టింటికి చేరుతాం. చాలా సంతోషంగా ఉంటుంది.*

**- కే ప్రణీత, పొన్కల్**

### ❖ శాస్త్రీయత ఉన్న పండుగ..



*మన దేశంలో ఎన్నో పండుగలు ఉన్నా, సుమారు పది రోజుల పాటు మహిళలంతా ఒక చోటకు వచ్చి వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ. ఈ పండుగకు ఎంతో శాస్త్రీయత ఉంది. ప్రభుత్వం పండుగను అధికారికంగా జరుపుతుండడంతో మహిళలు, మహిళా ఉద్యోగులకు ఎంతో వెసులుబాటు కలిగింది. బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీక.*

**- మందపెల్లి స్వర్ణలత, హాజీపూర్, ఎంపీపీ**

### ❖ సంప్రదాయాలకు ప్రతీక..



*తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు నెలవు. అత్యంత భక్తి శ్రద్ధలతో మహిళలు ప్రకృతికి ప్రతిరూపమైన పరమేశ్వరిని కొలుస్తూ పండుగ చేసుకుంటారు. చిన్నాపెద్దా తేడా లేకుండా బతకమ్మ పండుగను ఆనందంగా జరుపుకుంటారు. ఆడబిడ్డలు ఏ ఊరిలో ఉన్నా పండుగకు పుట్టింటికి చేరుకోవడంతో ప్రతి ఇంటా కోలాహం నెలకొని ఉంటుంది. చాలా సంతోషంగా ఉంటుంది.*

**- గుమ్మి ప్రదీప, అనంతశ్రీ కాలనీ, హాజీపూర్**

# రూ.2 లక్షలు సీజ్



గర్మిళ్ల : పట్టుబడిన నగదు చూపుతున్న పోలీసులు

గర్మిళ్ల, అక్టోబర్ 13 : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో శుక్రవారం వాహనాలు తనిఖీ చేస్తుండగా, దొనబండ గ్రామానికి చెందిన సల్లం భీమయ్య వద్ద రూ.2 లక్షలు దొరికినట్లు పట్టణ ఎస్ఐ రాజేందర్ తెలిపారు. ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు చెప్పారు. ఈ తనిఖీల్లో ఎలక్షన్ స్క్వాడ్ హెడ్ మధూకర్, హెడ్ కానిస్టేబుల్ ఆరిఫుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపల్లిలో రూ.లక్ష..

కన్నెపల్లి, అక్టోబర్ 13 : కన్నెపల్లిలో శుక్రవారం వాహనాల తనిఖీ చేస్తుండగా, రూ.లక్ష పట్టుకున్నట్లు ఎస్ఐ నరేశ్ తెలిపారు. బైక్‌పై వెళ్తున్న ధరణి భాస్కర్ వద్ద రూ.లక్ష లభించినట్లు పేర్కొన్నారు. తదుపరి విచారణ కోసం డబ్బును ఎఫ్ఎస్‌టీ టీం అధికారికి అప్పగించినట్లు తెలిపారు. ప్రజలు రూ.50 వేల కంటే ఎక్కువ నగదు సరైన పత్రాలు లేకుండా తీసుకెళ్లవద్దని సూచించారు. కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.



కన్నెపల్లిలో..

# ప్రచారం అవాస్తవం..



ఎస్పీ సురేశ్ కుమార్

ఆసిఫాబాద్, అక్టోబర్ 13 : సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్పను సన్మానిస్తున్నట్లుగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు, ఫొటోలు 20 నెలల క్రితం నాటివని, ప్రస్తుతం అలాంటి కార్యక్రమాలు జరుగలేదని కుమ్రం భీం ఆసిఫాబాద్ ఎస్పీ సురేశ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మరుక్షణం నుంచి జిల్లా పోలీసులు నియమావళిని పాటిస్తున్నామని తెలిపారు. గతంలో జిల్లాలో చేపట్టిన అనేక కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాలకు సహకరించిన వారిని అనేక సందర్భాల్లో సన్మానించిట్లు వివరించారు. అందులో భాగంగా ఎమ్మెల్యే కోనప్పను సన్మానించినట్లు తెలిపారు.

# బహిరంగ వేలం

జైనూర్, అక్టోబర్ 13 : మండలంలోని గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల బూసిమెట్టలో 2022-23 విద్యా సంవత్సరంలో పాడైపోయిన బియ్యానికి బహిరంగ వేలం వేయనున్నట్లు ప్రిన్సిపాల్ జే కళ్యాణి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 13 నుంచి 17వ తేదీ దరఖాస్తులను ఆర్సీవో ఐటీడీఏ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

- ఏడుగురిపై కేసు

వాంకిడి, అక్టోబర్ 13 : వాంకిడి మండలం లక్ష్మీపూర్ గ్రామ శివారులో పేకాట స్థావరంపై శుక్రవారం పోలీసులు దాడి చేశారు. ఇందులో ఏడుగురిని అదుపులోకి తీసుకున్నట్లు, వారి నుంచి రూ.2,800 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ డోలకాసి సాగర్ తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి, విచారిస్తున్నట్లు పేర్కొనానరు. పేకాట, ఆన్‌లైన్ జూదం ఆడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా పాల్పడితే సమాచారం అందించాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని ఎస్ఐ తెలిపారు.